పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

# గుంటూరు తూర్పు సమన్వయకర్త మరియు వైసిపి నగర అధ్యక్షురాలు అయినటువంటి

### షేక్ నూరి ఫాతిమా గారి జన్మదిన వేడుకలు..



**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్...**

మానవత సేవా సమితి వృద్ధుల ఆశ్రమంలో వారికి భోజనాలు ఏర్పాటు అలాగే పండ్లు పంపిణీ చేసి రానున్న రోజుల్లో నూరి ఫాతిమా గారు మరిన్ని పదవులు గొప్ప స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ సయ్యద్ షరీఫ్ రహమతుల్లా రియాజ్ సిరాజ్ షఫీ ఒకటో డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# రాజకీయ అవినీతా? లేక బ్యూరోక్రాట్ల చేతి వాటమా?

### సిఐడి విచారణ జరిపించి నిజానిజాల నిగ్గు తేల్చండి

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 25**

పురపాలక సంఘంలో జరిగిన అవినీతి రాజకీయ ఒత్తిళ్ల ద్వారా జరిగిందా లేక బ్యూరో కాట్ లు చేతి వాటం ప్రదర్శించారా అనే అంశం మీద ప్రభుత్వ ఉన్నత స్థాయి అధికారులతో లేదా సిఐడి విభాగంతో విచారణ జరిపించి నిజా నిజాల నిగ్గు తేల్చాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించకుండా చిన్న స్థాయి ఉద్యోగుల మీద చర్యలు తీసుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. గత ప్రభుత్వ పాలనలో చిలకలూరి పేట తో పాటు పల్నాడు జిల్లాలోని పలు పురపాలక సంఘాలలో అవినీతి కార్యకలాపాలు విచ్చలవిడిగా జరిగాయని ప్రజాధనం దోపిడీకి గురైందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సిఐడి లేదా ఉన్నత స్థాయి అధికారుల విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ప్రజలలో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని ఎన్ని సంవత్సరాల నుండి ఈ విధమైన అవినీతి జరుగుతుంది అనే ప్రజల సందేహం నివృత్తి కావాలంటే నిష్పాక్షిక విచారణ జరిపించాల్సిందేనని కోరారు. 15 మంది ఉద్యోగులు ఒకేసారి సస్పెండ్ కావడంతో ఈ అంశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని కనుక రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారు రాజకీయ నాయకులైనా ఉద్యోగులైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి జరుగుతున్న ఈ అవినీతి ,అక్రమాలను గుర్తించడంలో ప్రభుత్వ ఆడిటింగ్ విభాగం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్ని సంవత్సరాల కాలం నుంచి ఈ అవినీతి జరుగుతుందో సమగ్రమైన దర్యాప్తు జరిపించడం ద్వారా భవిష్యత్తులో రాజకీయపరమైన అవినీతి అయినప్పటికీ ఉద్యోగుల ద్వారా జరిగేటటువంటి అవినీతి అయినప్పటికీ అడ్డుకట్ట వేయగలిగే అవకాశం ఉంటుందని రాధాకృష్ణ అభిప్రాయ పడ్డారు. పురపాలక సంఘంలో జరిగిన అవినీతికి సంబంధించిన అంశాన్ని బయటపెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేందుకు ముందడుగు వేసిన పురపాలక సంఘ కమిషనర్ పి శ్రీహరిరావును రాధాకృష్ణ అభినందించారు. అయితే సమగ్ర విచారణ చేసి ఈ సంఘటనకు కారకులైన బాధ్యులను గుర్తించిన తరువాత వారి మీద చర్య తీసుకోవడం సమంజ సమని ఒకవేళ విచారణ అనంతరం ఈనాడు అను మానంతో సస్పెండ్ చేసినటువంటి అధికారులు నిజా యితీపరులను నిర్ధారించబడితే వారికి వ్యక్తిగతంగా జరిగిన నష్టానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. 2021 నుండి 2024 సంవత్సరం ఎన్నికల సమయం వరకు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రజాధనాన్ని దోపిడీ చేసిన వారు ఎవరైనప్పటికీ తగు చర్యలు తీసుకొని అవినీతికి గురైన సొమ్మును రికవరీ చేయాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

# వరద ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్ గుంటూరు. ఇంచార్జ్**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో గత వర్షాకాలంలో వరద ముంపునకు గురయిన ప్రాంతాలను,ఈ సారి ముందుగానే గుర్తించి దీనికి గల కారణాలను గుర్తించి, ఈ సారి వరద ముంపునకు గురవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశ మయ్యారు. ప్రధానంగా నియోజవర్గంలో తాను పర్యటించినప్పుడు పలు సమస్యలు గుర్తించి, వెంటనే అంచనాలు రూపొంచించి తనకు అంద జేయమని ఆదేశించిన కూడా కొంతమంది అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని, ప్రజా సమస్యల విషయంలో ఈ నిర్లక్ష్యం తగదని, అటువంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి డివిజన్ కు ఒక బ్లూ ప్రింట్ సిద్ధం చేసి, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించేలా రూపొందించి తనకు అందజేయాలన్నారు. అదే విధంగా 45వ వార్డులోని వైకుంఠధామం వద్ద రిటైనింగ్ వాల్ పనులు గుత్తేదారు ఎందుకు పనులు ప్రారంభచలేదని, అదేవిధంగా ఎస్.కే.బీ.యం స్కూల్ లో గోడ కూలి ప్రమాదకరంగా ఉన్న విషయం తెలిసి కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో %జు.జూ% లు సరిగ్గా పనిచేయటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, దీని వలన పనులు ముందుకు జరగక ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తం అవుతున్నదన్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే గుంటూరు మునిగిపోవటం బాధాకరం అని, వర్షాకాలం ఇప్పుడే ప్రారంభం అవ్వటం వలన వెంటనే పీకలవాగు,కాలువల మీద ఆక్రమణలు తొలగించి, అవసరం అయ్యిన చోట యంత్రాలను ఉపయోగించి శుభ్రపరచాలని ఆదేశించారు. వర్షపు నీరు నిలబ డకుండా అవసరమయిన చర్యలను వెంటనే తీసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ ఈ కోటేశ్వరరావు, డీ.ఈ లు శ్రీనివాసరావు,మధుసుధనరావు, రమేష్ , ఏ.ఈ లు చైతన్య, దీప,ప్రసాద్ లు పాల్గొన్నారు.







# కన్నుల పండుగగా అమ్మవారికి లక్ష మల్లెలాభిషేకం

**(పెన్ పవర్ మే 25) చల్లపల్లి**

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నడకుదురులో స్వయంభూగా వెలసిన శ్రీ పృద్వీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నిర్వహించిన లక్ష మల్లెలాభిషేకం కన్నుల పండుగ జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కంఠంరాజు గణపతి దీక్షితులు (సాయిబాబు శర్మ) పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, గోత్రనామ సంకల్పం స్వామివారికి రుద్రాక్ష పూజ, ధూప, దీప, మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పములు, సమర్పణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీబాలా త్రిపుర సుందరి అమ్మవారికి మహా స్నపన, అలంకారం చేశారు. శ్రీ లలితా సహస్రనామ పారాయణం అనంతరం మల్లె పుష్పార్చన కుంకుమార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 200 మంది భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను గ్రామ పెద్దలు నాదెళ్ల త్రివిక్రమ్ రావు, విశ్రాంత ఆర్టీవో నాదెళ్ల శివరామకృష్ణలు పర్యవేక్షించారు.

# ట్రాక్టర్ పై నుండి జారిపడి డ్రైవర్ మృతి



**వేటపాలెం, పెన్ పవర్, మే 25**

ట్రాక్టర్ మీద నుండి వెళ్లడంతో ఒక వ్యక్తి మరణించిన ఘటన వేటపాలెం మండలం విఘ్నేశ్వర కాలనీలో ఆదివారం జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ పిగిలి వాసు ఇసుక లోడింగ్ కోసం ఆ కాలనీకి వెళ్లాడు. ఏటవాలుగా ఉన్న ప్రాంతంలో ట్రాక్టర్ ను నిలిపి, లోడింగ్ పూర్తయ్యాక ట్రాక్టర్ ఎక్క బోయి జారి కింద పడ్డాడు. అదే సమయంలో ట్రాక్టర్ అతని మీద నుండి వెళ్లడంతో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా గుంటూరు జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

**పెన్ పవర్ గుంటూరు ఇంచార్జ్...**

ఈ రోజున బిజెపి జిల్లా ఆఫీస్ నందు జిల్లా అధ్యక్షులు తులిమిల్లి శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి గారు విచ్చేసినారు, ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమం లేనిదే రాష్ట్ర అభివృద్ధి లేదు అలాగే ఈ రోజున దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రైతు సంక్షేమం కోసం రైతు అభివృద్ధి కోసం వ్యవసాయం నకు అనేక రకాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తూ రైతు అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా రైతు కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నది కావున జిల్లాలో ప్రతి గ్రామంలోనూ బిజెపి కిసాన్ మోర్చా కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.కుమారస్వామి చేతులమీదుగా జిల్లాలో ఎన్నికైన నీటి సంఘం డైరెక్టర్లను సత్కరించుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు గారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో నూ కిసాన్ మోర్చా కమిటీలను ఏర్పాటు చేయాలని తద్వార పార్టీ సభ్యత్వాన్ని పెంచుకొని రాబోయే స్థానిక సంస్థల్లో పోటీ చేసే స్థాయికి భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఇంకనూ ఈ కార్యక్రమంలో టుబాకో బోర్డ్ చైర్మన్ యశ్వంత్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. పాండురంగ విఠల్, రాష్ట్ర గ్రామ పంచాయితీ కమిటీల ఇంచార్జ్ వై వి సుబ్బారావు గారు రాయలసీమ ప్రాంత జోనల్ ఇంచార్జ్ శరత్ కుమార్ రెడ్డి గారు భీమినేని చంద్రశేఖర్, చరక కుమార్ గౌడ్, కొత్తూరు వెంకట సుబ్బారావు, వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు అసెంబ్లీ కన్వీనర్స్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

### ప్రమాదంలో గాయపడిన స్నేహితునికి 41వేల ఆర్థిక సాయం



**(పెన్ పవర్ మే 25) చల్లపల్లి**

చల్లపల్లి ఎస్ ఆర్ వై ఎస్ పి కళాశాలలో 1997- 98 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ స్నేహితునికి మేమున్నామంటూ అండగా నిలబడ్డారు. తమతో పాటు చదివిన కిషోర్ అనే వ్యక్తి రెండు సంవత్సరాల క్రితం ప్రమాదానికి గురవటంతో కాలు విరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు నడవలేని స్థితిలో కనీసం పనికి కూడా వెళ్ళలేని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న కిషోర్ స్నేహితులు అందరూ చేయి చేయి కలిపి తమ వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. సమకూర్చిన మొత్తం 41 వేల రూపాయల నగదును ఆదివారం కిషోర్కు అందజేశారు. నగదు అందజేసిన వారిలో వెనిగళ్ళ తారక జగదీష్, పులి బాబ్జి, గంజాల శ్రీను సుబ్రహ్మణ్యం, ఖాజా బాబు, కిషోర్లు ఉన్నారు.

